నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**స్థానిక పాలనపై ఆడిట్ కేంద్రం**

స్థానిక సంస్థలకు సంబంధించిన వ్యయాలను ఆడిటింగ్ చేసేందుకు ఒక కొత్త కార్యాలయాన్ని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో భారత్‌లో ఏర్పాటైన తొలి ఆడిటింగ్ సంస్థ ఇదే. దీన్ని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ అంటారు. స్థానిక సంస్థలకు సంబంధించిన ఆడిటింగ్ అంశాలకు ప్రత్యేక కార్యాలయం ఇది.

nipuna
Every Wednesday Free Supplement
31 జూలై 2024
పేజీలు 8

# తెలంగాణ బడ్జెట్ 2024-25

- డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క 2024, జూలై 25న 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను రూ.2,91,159 కోట్ల అంచనాతో ప్రవేశ పెట్టారు.

**ముఖ్యాంశాలు**

- మొత్తం బడ్జెట్- రూ.2,91,159 కోట్లు
- రెవెన్యూ రాబడులు- రూ.2,21,24.2 కోట్లు
- మూలధన రాబడులు- రూ.2,90,814 కోట్లు
- రెవెన్యూ వ్యయం- రూ.2,20,944 కోట్లు
- రెవెన్యూ మిగులు- రూ.297 కోట్లు
- మూలధన వ్యయం- రూ.33,487 కోట్లు
- పన్నుల రాబడి- రూ.1,38,181 కోట్లు
- పన్నేతర రాబడులు- రూ.26,216 కోట్లు
- కేంద్రం గ్రాంట్లు- రూ.21,636 కోట్లు
- కేంద్ర పన్నుల్లో వాటా- రూ.26,216 కోట్లు
- ద్రవ్య లోటు- రూ.49,255 కోట్లు



**పెరిగిన ద్రవ్యలోటు**

- రాష్ట్ర ఆర్థిక ద్రవ్యలోటు 2022-23లో రూ.32,556 కోట్లు ఉంది. గతేడాది 2023-24 బడ్జెట్‌లో ఇది రూ.38,234 కోట్లకు చేరవచ్చని, ఈ మొత్తాన్ని రుణాలు తీసుకుంటామని గత బడ్జెట్‌లో అంచనా వేశారు. కానీ గత మార్చి నాటికి ద్రవ్యలోటు రూ.49,372 కోట్లు ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.
- బడ్జెట్‌లో మరో కీలక అంశం రెవెన్యూ మిగులు 2022-23లో రూ.5,943 కోట్లు ఉండగా, 2023-24లో రూ.4,881 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇది రూ.1704 కోట్లకు పడిపోయినట్లు సవరణ బడ్జెట్‌లో తెలిపింది. ఈ ఏడాది ఇది రూ.297 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.

**సంక్షేమానికి కేటాయింపులు**

- సాంఘిక సంక్షేమ శాఖ- రూ.7,638 కోట్లు
- గిరిజన సంక్షేమ శాఖ- రూ.3,969 కోట్లు
- బీసీ సంక్షేమ శాఖ- రూ.9,200 కోట్లు
- మైనారిటీ సంక్షేమ శాఖ- రూ.3,003 కోట్లు
- ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి- రూ.26,065 కోట్లు
- ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి- రూ.13,757 కోట్లు
- మొత్తం- రూ.63,633 కోట్లు

**అప్పులపై ఆందోళన**

- 2014-15లో రాష్ట్ర జీఎస్‌డీపీలో 14.4 శాతం అప్పులు ఉంటే 2023-24 నాటికి 27.8 శాతానికి పెరిగాయి.
- వచ్చే ఆదాయంలో 34 శాతం అప్పులను తిరిగి చెల్లించడానికి, వడ్డీలకు కేటాయించడానికి సరిపోతుంది. మరో 35 శాతం జీతాలు, పింఛన్లకు పోతే మిగిలిన దాంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కష్టమవుతుందని ప్రభుత్వం పేర్కొన్నది.
- వడ్డీ కింద చెల్లింపులు 2020-21లో రూ.16,841 కోట్లు ఉంటే 2021-22లో రూ.19,161 కోట్లకు పెరిగింది.
- 2014-15లో రూ.72,658 కోట్లున్న అప్పు 2023-24కు మొత్తం అప్పు రూ.6,71,757 కోట్లకు చేరిందని, 824 శాతం పెరిగిందని తెలిపింది.

**తెలంగాణ బడ్జెట్ సమగ్ర స్వరూపం** (అంకెలు రూ.కోట్లలో)

| అంశం | 2022-23 వాస్తవ గణాంకాలు | 2023-24 సవరించిన అంచనా | 2024-25 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| 1. రెవెన్యూ రాబడులు | 1,59,350.29 | 1,69,089.59 | 2,21,242.23 |
| కేంద్ర పన్నుల్లో వాటా | 19,668.15 | 23,742.04 | 26,216.38 |
| పన్ను ఆదాయం | 1,06,948.94 | 1,11,798.14 | 1,38,181.26 |
| పన్నేతర ఆదాయం | 19,553.99 | 23,819.50 | 35,208.44 |
| గ్రాంట్లు | 13,179.21 | 9,729.91 | 21,636.15 |
| 2. మూలధన వసూళ్లు | 45,143.40 | 57,006.25 | 69,572.48 |
| బహిరంగ మార్కెట్ రుణాలు | 40,150.00 | 49,618.00 | 57,112.48 |
| కేంద్రం నుంచి రుణాలు | 2,500.98 | 1,948.34 | 3,900.00 |
| ఇతర రుణాలు | 1,409.98 | 910.22 | 1,000.00 |
| డిపాజిట్లు తదితరాలు | 53.56 | 4,500.00 | 4,000.00 |
| రుణాలు, అడ్వాన్సులు | 628.84 | 35.97 | 3,560.00 |
| (1+2) మొత్తం రాబడులు | 2,04,493.69 | 2,26,095.84 | 2,90,814.71 |
| రెవెన్యూ వ్యయం | 1,53,406.65 | 1,67,384.69 | 2,20,944.81 |
| అందులో వడ్డీల చెల్లింపు | 21,821.21 | 23,337.40 | 17,729.77 |
| మూలధన వ్యయం | 17,880.58 | 44,252.68 | 33,486.50 |
| రుణాలు, అడ్వాన్సుల చెల్లింపు | 21,248.41 | 6,860.77 | 19,626.32 |
| పాత బకాయిల చెల్లింపు | 8,336.00 | 9,341.17 | 13,117.60 |
| కేంద్ర రుణాల చెల్లింపు | 515.73 | 324.70 | 397.66 |
| ఇతర రుణాల చెల్లింపు | 3,135.36 | 2,852.93 | 3,486.10 |
| మొత్తం వ్యయం | 2,04,522.73 | 2,31,017.19 | 2,91,059.00 |

**వ్యవసాయ అనుబంధ రంగాలు**

- వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయింపులు రూ.72,659 కోట్లు. రుణమాఫీ రూ.26,000 కోట్లు, రైతు భరోసా రూ.15,075 కోట్లు, రైతు బీమాకు రూ.1590 కోట్లు కేటాయించారు.

**శాఖల వారీగా కేటాయింపులు (రూ.కోట్లలో)**

- వ్యవసాయం-సహకారం- 49,383
- పంచాయతీరాజ్ (గ్రామీణాభివృద్ధి)- 29,816
- ఆర్థిక శాఖ- 47,713
- సాగునీటి రంగం- 22,301
- ఇంధన శాఖ- 16,410
- పురపాలక-పట్టణాభివృద్ధి- 15,594
- వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం- 11,468
- హోం శాఖ- 9,564
- ప్రాథమిక విద్య- 17,942
- గృహ నిర్మాణం- 9,184
- ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ- 7,638
- వెనుకబడిన తరగతుల సంక్షేమం- 9,200
- రవాణా శాఖ- 4,202
- రోడ్లు-భవనాల శాఖ- 5,790
- గిరిజన సంక్షేమ శాఖ- 3,969
- ప్రణాళిక శాఖ- 3,783
- మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ- 2,736
- ఉన్నత విద్య- 3,350
- పౌర సరఫరాలు- 3,836
- మైనారిటీ సంక్షేమం- 3,003
- పరిశ్రమలు-వాణిజ్యం- 2,762
- పశుసంవర్ధక-మత్స్య శాఖ- 1,980
- న్యాయశాఖ- 2,306
- రెవెన్యూ- 2,106
- సాధారణ పరిపాలన- 1,134
- పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక- 1,064
- యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ- 1,046
- ఐటీ- 774
- కార్మిక-ఉపాధి కల్పన- 882
- శాసనసభ వ్యవహారాలు- 220

**మహానగరకి నిధులు**

- గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు
- మూసీ సుందరీకరణకు రూ.1500 కోట్లు
- జీహెచ్ఎంసీకి రూ.3,065 కోట్లు
- హైదరాబాద్ జలమండలికి రూ.3,385 కోట్లు
- హైదరాబాద్ మెట్రోకు రూ.1100 కోట్లు

**యూనివర్సిటీలకు రూ.500 కోట్లు**

- ఓయూ, మహిళా యూనివర్సిటీలకు రూ.200 కోట్లు కేటాయించగా, మిగిలిన 10 యూనివర్సిటీలకు రూ.300 కోట్లు కేటాయించారు.

**విద్యాశాఖ**

- గతేడాది విద్యాశాఖకు రూ.19,093 కోట్లు కాగా, ఈసారి రూ.21,292 కోట్లు ప్రతిపాదించారు. రూ.2199 కోట్లు పెంచారు. మొత్తం బడ్జెట్‌లో విద్యాశాఖ వాటా 7.3 శాతం.

**నీటిపారుదల కేటాయింపుల స్వరూపం (రూ.కోట్లలో)**

- చిన్న నీటి పారుదల- 857.73
- మధ్య తరహా ప్రాజెక్టులు- 953.21
- భారీ ప్రాజెక్టులు- 8,476.48
- నీటి పారుదల అభివృద్ధి సంస్థ- 255.08
- భూగర్భ జలవనరుల శాఖ- 17.02

**ప్రాజెక్టులకు ఎంత? (రూ.కోట్లలో)**

- కాళేశ్వరం- 1,676.46
- పాలమూరు-రంగారెడ్డి- 1285
- ఏఎంఆర్‌పీ- 800
- కల్వకుర్తి- 715
- సీతారామ- 687.81
- నాగార్జున సాగర్ ఎత్తిపోతలు- 500
- కోయిల్‌సాగర్- 429.86
- శ్రీపాద ఎల్లంపల్లి- 349.66
- డిండి- 300
- వరద కాలువ (సీతు కరీంనగర్)- 265.21
- ప్రాణహిత-చేవెళ్ల- 248.99
- జే చొక్కారావు దేవాదుల- 245
- చిన్న కాళేశ్వరం- 200
- సంగంబండ- 188.07
- లోయర్ పెన్‌గంగ- 133.83
- నెట్టెంపాడు- 105
- సీతారామ లింక్ కాలువ- 111.62
- కాళేశ్వరం వెనుక జలాల రక్షణ గోడలు- 100
- నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ (సీతు నల్లగొండ)- 96.07
- మోడికుంట వాగు- 86.68
- మూసీ ప్రాజెక్ట్- 64
- ఘన్‌పూర్ సిస్టం (ఫతేనహర్ కాలువ-పాపన్నపేట పొడిగింపు)- 57
- లెండి- 27.50
- కుప్తి- 23.40
- పీవీ నర్సింహారావు కంతానపల్లి- 20.04
- పాలెం వాగు- 17.02

**నీటి ప్రాజెక్టుకు కేటాయింపులు**

- గత బడ్జెట్‌లో రూ.9,381 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం రూ.10,829 కోట్లు కేటాయించినట్లు తెలిపింది.

**నిజాం షుగర్స్ పునరుద్ధరణ దిశగా**

- నిజాం షుగర్స్ లిమిటెడ్ పునరుద్ధరణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. దీనికి ఈ బడ్జెట్‌లో రూ.139 కోట్లు కేటాయించారు.
- బడ్జెట్‌ను శాసన మండలిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు.

**ప్రాధాన్య రంగాలకు కేటాయింపులు (రూ.కోట్లలో)**

- వ్యవసాయ కూలీలకు రైతు భరోసా- 1200
- పంటలకు బోనస్- 1800
- పంటల బీమా- 1300
- చేయూత (పింఛన్లు)- 14,861
- విద్యుత్ సబ్సిడీ- 11,500
- సాగునీటి ప్రాజెక్టులు (పనులకు)- 10,829
- ఇందిరమ్మ ఇళ్లు- 7,740
- మహాలక్ష్మి (ఆర్టీసీ ఉచిత ప్రయాణం)- 4,084
- గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్)- 2,418
- మహాలక్ష్మి- (ఎల్పీజీ సబ్సిడీ)- 723
- డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు- 1302
- రాజీవ్ ఆరోగ్యశ్రీ- 1065
- హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్స్- 3,385
- హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్- 2,654
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి- 1500
- హెచ్ఎండీఏ అభివృద్ధి- 500
- హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)- 200
- 10 లక్షల జనాభా దాటిన నగరాలకు ఫైనాన్స్ గ్రాంట్లు- 411
- ప్రాంతీయ రింగ్ రోడ్డు- 1525
- హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్- 500
- ఓల్డ్ సిటీ మెట్రో- 500
- ఎయిర్‌పోర్టు మెట్రో కనెక్టివిటీ- 100
- పర్యాటక ప్రాజెక్టులు- 513
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు- 2000
- అంతర్జాతీయ పాఠశాలల ఏర్పాటు- 500
- అధునాతన సాంకేతిక కేంద్రాలు (ఐటీఐ)- 300
- నైపుణ్య విశ్వవిద్యాలయం- 100

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్



## Scholarships

**Scholarship Name : Legrand Empowering Scholarship Program 2024-25**

**Description**: Legrand invites applications from merito rious girls, differently-abled girls, LGBTQ+ students, Covid-affected students and students with single parents or orphans pursuing B.Tech., B.E., B.Arch., or other undergraduate degrees in Finance or Science (such as B.Sc., B.Com., B.B.A., etc.) across India. The scholarship is meant to support meritorious students to pursue a career in Engineering, Architecture, Finance and Sciences.

**Eligibility:** • The scholarship is open to meritorious girls, differently-abled girls, LGBTQ+ students, Covid-affected students and students with single parents or orphans across India.

- Applicants must have secured admission in B.Tech., B.E., B.Arch., B.B.A., B.Com., or B.Sc. degrees in India.
- Applicants must have passed Class 12 in the year 2023–24.
- Girl students must have secured a minimum of 70% and above marks in Classes 10 and 12 examinations.
- Special category* students must have secured 60% marks in Classes 10 and 12 examinations. Exceptions may be considered on a case-by-case basis.
- The annual family income of the applicant from all sources must be less than INR 5,00,000.
- Preference will be given to special category* students.

**Special category:** Differently-abled girl students, LGBTQ+ students, Covid-affected students, and students with single parents or orphans.

**Prizes & Rewards:** • Girl students are awarded 60% course fees up to INR 60,000 per year till the completion of course based on academic performance.

- Students in the special category* will be awarded 80% fees up to INR 1,00,000 per year till the completion of the course based on academic performance.

***Special category:** Differently-abled girl students, LGBTQ+ students, Covid-affected students, and students with single parents or orphans.

**Last Date to Apply:** 10-08-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/LFLS9